
చెట్టును దూరం నుంచి చూసేందుకు ఏర్పాటు చేసిన కెనాన్‌వాక్ ట్రాక్

సందర్శనకు..
పిల్లలమర్రి రెడీ

- ఏర్పాట్లు చేస్తున్న అధికారులు
- పంద్రాగస్టులోగా ప్రారంభించేందుకు కసరత్తు
- ఊడలకు చెదలు పట్టడంతో 2018లో మూసివేత
- ఫలించిన చెట్టు రక్షణ చర్యలు
- పిల్లలమర్రి, జూ పార్క్ మెయింటెనెన్స్‌కు దాతల కోసం ఎదురుచూపు


పిల్లల మర్రి వద్ద ఏర్పాటు చేసిన బుద్ధుడి విగ్రహం

మహబూబ్‌నగర్, ఆగస్టు 7: పాలమూరుకు తలమానికమైన పిల్లలమర్రి పునఃదర్శనానికి ఏర్పాట్లు చేస్తున్నారు. శతాబ్దాల చరిత్ర కలిగిన మహావృక్షానికి చెదలు పట్టడంతో చారిత్రాత్మక సంపదను కాపాడుకునేందుకు అధికారులు, పాలకులు ఆరేళ్లుగా చేసిన ప్రయత్నాలు ఫలించాయి. దాంతో సందర్శకులు మళ్లీ చూసేందుకు రెడీ అవుతోంది.

ఫలించిన ట్రీట్‌మెంట్

పాలమూరు పట్టణానికి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న పిల్లలమర్రి అంటే ఉమ్మడి పాలమూరుతోపాటు తెలంగాణ రాష్ట్రంలోనే ప్రసిద్ధి చెందింది. పర్యాటకులు ఇక్కడికి అధిక సంఖ్యలో వచ్చి మహావృక్షం కింద ఉల్లాసంగా గడిపేవారు. 2018లో చెదలు పట్టడంతో వృక్షంలోని రెండు భారీ ఊడలు నేలకొరిగాయి. ఇక చరిత్ర గత వైభవమే అని అంతా అనుకుంటున్న సమయంలో అధికారులు, పాలకులు సందర్శకులను నిలిపివేసి, చెద నివారణ చర్యలు చేపట్టారు. సెలైన్ బాటిళ్లలో రసాయన మిశ్రమాన్ని నింపి, కొన్నేళ్లపాటు అటవీశాఖ అధికారులు చేసిన ట్రీట్‌మెంట్ సత్ఫలితాలను ఇచ్చింది. ఫలితంగా మహావృక్షం మళ్లీ లేచి నిలబడింది. సన్నటి దారంపోగుల మాదిగా వచ్చే ఊడలను కాపాడుకుంటూ, అవి నేలలోకి చొచ్చుకుపోయేలా పీవీసీ పైప్‌లను ఏర్పాటు చేశారు. దాంతో సందర్శకులను మళ్లీ అనుమతించేందుకు యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. చెట్టును తాకకుండా దగ్గర నుంచి తిరిగి చూసేందుకు వీలుగా బారికేడింగ్‌ను, వృక్షం చుట్టూ ఫెన్సింగ్‌ను, చిల్డ్రన్ పార్క్‌ను ఏర్పాటు చేశారు. అందంగా వాల్ రైటింగ్ చేయించారు. రూ.30 లక్షలతో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేసి, ప్రారంభానికి సిద్ధం చేసి ఉంచారు.


పచ్చగా కళకళలాడుతున్న పిల్లలమర్రి చెట్టు


గోడలపై ఆకట్టుకుంటున్న పెయింటింగ్స్

ఊడలు నేలకొరిగిన చోట అధికారులు ఇచ్చిన ట్రీట్‌మెంట్‌తో చెట్టు మళ్లీ ఠీవీగా నిలబడింది. పచ్చటి కొమ్మలు.. బలమైన ఊడలతో పూర్వ వైభవాన్ని సంతరించుకుంది. అన్నీ అనుకున్నట్లు జరిగితే కొన్నేళ్లుగా సందర్శకుల దర్శనానికి దూరంగా ఉన్న మహామర్రి వృక్షం.. పంద్రాగస్టు లేదంటే ఈ నెలాఖరు వరకు తిరిగి ప్రారంభించేలా కసరత్తు జరుగుతోంది.

మ్యూజియాన్ని అభివృద్ధి చేస్తే..

పిల్లలమర్రితో పాటు అక్కడ ఉన్న మినీ జూ పార్క్‌లో గల జింకలు, మొసళ్లకు ఫీడింగ్, సిబ్బంది ఖర్చులు నెలకు రూ.80 వేల వరకు మెయింటనెన్స్ కోసం అవసరం అవుతున్నాయి. అందుకు అధికారులు దాతలకోసం ఎదురుచూస్తున్నారు. పార్క్‌ను తిరిగి ప్రారంభించిన తరువాత కొంత ఆదాయం సమకూరే అవకాశం ఉంది. అయితే రెగ్యులర్‌గా మెయింటెనెన్స్ కోసం కొంత డబ్బు అవసరం అవుతోంది. మెయింటెనెన్స్‌తోపాటు సందర్శకులను ఆకర్షించేందుకు ప్రస్తుతం ఉన్న జూ ను మరింత అభివృద్ధి చేసుకోవాల్సి ఉంది. అలాగే చిల్డ్రన్ పార్క్, అక్కడ ఉన్న మ్యూజియాన్ని అభివృద్ధి చేస్తే పర్యాటకుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంటుంది.


వేర్లు లోపలికి చొచ్చుకుపోవడానికి ఏర్పాటు చేసిన పీవీసీ పైపులు


అధికారుల రక్షణ చర్యలతో భూమి లోపలికి చొచ్చుకెళ్ళిన కొత్త ఊడలు

ఫ్యాషన్ షో అదిరింది

- జోగులాంబ గద్వాలలో ఆకట్టుకున్న ఫ్యాషన్ షో
- యువత చేనేత వస్త్రాలను ధరించాలి
- కలెక్టర్ బీఎం సంతోష్



గద్వాల న్యూటౌన్, ఆగస్టు 7: యువత చేనేత వస్త్రాలను ధరించి, సాంస్కృతిక వారసత్వ సంపదను, చేనేత రంగాన్ని ప్రోత్సహించాలని కలెక్టర్ బీఎం సంతోష్ అన్నారు. జోగుళాంబ గద్వాల కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో బుధవారం జాతీయ చేనేత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేనేత దుస్తులు ధరించి నిర్వహించిన ఫ్యాషన్ షో ఆకట్టుకుంది. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డితో కలిసి కలెక్టర్.. జ్యోతి ప్రజ్వలన చేసి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతకుముందు జిల్లా కేంద్రంలో కలెక్టర్, అధికారులు, చేనేత కార్మికులు, కళాకారుల బృందంతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం చేనేత వస్త్రాలు ధరిస్తామని, వారసత్వ కళారంగాన్ని కాపాడుతామని కలెక్టరేట్‌లో ప్రతిజ్ఞ చేశారు. తర్వాత డిగ్రీ, జూనియర్ కళాశాల విద్యార్థులు చేనేత చీరలు, దుస్తులు ధరించి ఫ్యాషన్ షో చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. పవర్‌లూమ్ కంటే చేతితో నేసే హ్యాండ్లూమ్ పని ఎంతో గొప్పదన్నారు. గద్వాల చేనేత చీరలంటే ఎంతో ఖ్యాతి ఉందన్నారు. ఈ చీరలు దేశంలోనే పేరెన్నిక గలవన్నారు. చేనేత వృత్తిని, అందులోని నైపుణ్యాన్ని యువత తెలుసుకుని నేర్చుకోవాలన్నారు. జిల్లాలో ఫ్యాషన్ షో నిర్వహించడం వల్ల అనేక ప్రాంతాలలో గద్వాల చేనేత వస్త్రాల ఉనికి చాటి చెప్పినట్లు అవుతుందన్నారు. చేనేత వస్త్రాలు ప్రజలు ధరించాలని, తద్వారా అందరికీ అవగాహన కల్పిస్తే రంగాన్ని కాపాడినవారం అవుతామన్నారు. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. గద్వాల చీరలకు ప్రపంచంలోనే ప్రత్యేకత ఉందన్నారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి చేనేత పార్కు ఏర్పాటు చేయడానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ఫ్యాషన్ షోలో పాల్గొన్న విద్యార్థులను ఎమ్మెల్యే అభినందించారు. చేనేత వృత్తిలో నైపుణ్యం పొందిన కార్మికులను, ఫ్యాషన్ షోలో పాల్గొన్న విద్యార్థులను, వివిధ పాఠశాలలు, కళాశాలల్లో వ్యాసరచన, ఉపన్యాస పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు, బ్యాంకర్లకు మెమొంటోలు అందించారు. కార్మికులకు పావలా వడ్డీ రుణాల చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, సహాయ సంచాలకులు, చేనేత జౌళిశాఖ అధికారి గోవిందయ్య, గద్వాల చేనేత సహకార సంఘం అధ్యక్షుడు రామలింగేశ్వర్‌కాఫ్లే, కౌన్సిలర్లు, అధికారులు ఉన్నారు.


చేనేత కార్మికులను సన్మానిస్తున్న కలెక్టర్ బీఎం సంతోష్, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, అధికారులు


రైతు వేషధారణలో..


చీర, లంగావోణీలో విద్యార్థినుల హొయలు


ఆకట్టుకున్న ప్రదర్శనలు

ఉపాధ్యాయుడిగా మారిన కలెక్టర్

- రేవల్లి కస్తూర్బా విద్యార్థినులకు గణితం బోధించిన ఆదర్శ్ సురభి


గణితం బోధిస్తున్న వనపర్తి కలెక్టర్

రేవల్లి, ఆగస్టు 7: వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఉపాధ్యాయుడిగా మారారు. రేవల్లి మండలంలోని కస్తూర్బా పాఠశాల పదో తరగతి విద్యార్థినులకు గణితం చెప్పారు. మండలంలోని చెన్నారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను, మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలను కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను కలెక్టర్ బుధవారం తనిఖీ చేశారు. చెన్నారం పాఠశాలలో విద్యార్థులు తాగడానికి బిగించిన ప్లాస్టిక్ నల్లాలు కొన్ని పాడైపోవడంతో స్టీల్ నల్లాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్ ఒక గణితం లెక్క ఇచ్చి, పరిష్కరించాలని చెప్పగా చేయలేకపోయారు. దాంతో ఎంఈవో శ్రీనివాస్ గౌడ్‌పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులపై సరైన పర్యవేక్షణ చేయాలని, ఆంగ్ల మాధ్యమంలో బోధించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం రేవల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలను తనిఖీ చేశారు. సీసీ కెమెరాలు బిగించాలని, లైట్లు ఏర్పాటు చేయాలని, డ్రైనేజీ నిర్మించాలని పంచాయతీ రాజ్ శాఖ డీఈ శ్రీనివాసులును ఆదేశించారు. అదే విధంగా వంట గదిని, డైనింగ్ హాల్‌ను పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు గణితం బోధించారు. రేవల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను పరిశీలించి, రిజిస్టర్లు, గదులు, పరిసరాలను తనిఖీ చేశారు. చెత్తను తొలగించి, పరిసరాలను శుభ్రంగా ఉంచాలని పంచాయతీ కార్యదర్శి హరీశ్‌కు సూచించారు. ఆస్పత్రి సమస్యల గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మీదేవి, ఎంఈవో శ్రీనివాస్ గౌడ్, పంచాయతీ రాజ్ శ్రీనివాసులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

In the court of Civil Judge Senior Division Nashik at Nashik..
C.M.A. No. 246/2024
1. Smt. Komal Gopal Mewani
2. Harish Gopal Mewani
3. Naresh Gopal Mewani
4. Subhash Gopal Mewani
-Vs- ..Applicants
None ......Opponent

Notice is hereby given to the public at large that petitioner 1. Smt. Komal Gopal Mewani, 2. Harish Gopal Mewani, 3.Naresh Gopal Mewani, 4.Subhash Gopal Mewani has filed C.M.A. No. 246/2024 in he court of civil judge Senior Division at Nashik for the grant of succession certificate regading agriculture land situated at village amarachintha, dist. wanaparthy Telangana bearing survey No. 703/3 left by deceased Gopal Ramdas Mewani who died on 29-10-2021.

Notice is issued in the name of general public that in care any body has any objection for the grant of succession certificate in the name of petitioners, he/she can file objections to the same on or before 09-08-2024 failing which the petition / application shall be decided in accordance with law and succession certificate will be granted to the petitioners.

Given under my hand and seal of the court this date Nashik.

Date: 04-07-2024
Signature:
Superintendent
Civil Judge Senior Division, Nashik.

ఆంధ్రజ్యోతి
వాక్ ఇన్ ఇంటర్వ్యూ
ఆంధ్రజ్యోతి దినపత్రిక మహబూబ్‌నగర్
జిల్లా డెస్క్‌లో పనిచేయడానికి అనుభవం కలిగిన
జర్నలిస్టులు, గ్రాఫిక్ డిజైనర్లు కావాలి

జర్నలిస్టులు
- డిగ్రీ పాసై ఉండాలి. వయస్సు 50 సంవత్సరాల లోపు ఉండాలి.
- తెలుగు భాషపై, వర్తమాన వ్యవహారాలపై మంచి పట్టు ఉండాలి.
- ఇంగ్లీషు అర్థం చేసుకోగలిగి ఉండాలి.
- ఏదైనా ప్రముఖ పత్రిక జిల్లా డెస్క్‌లో కనీసం ఏడేళ్లు పనిచేసిన అనుభవం ఉండాలి.
- క్వార్క్ ఎక్స్‌ప్రెస్‌లో పేజీ లేఅవుట్ చేయగలిగి ఉండడం అదనపు అర్హత.
- అనుభవం, అర్హతల ప్రాతిపదికన వేతనం ఉంటుంది.

గ్రాఫిక్ డిజైనర్లు
- ఇంటర్/డిగ్రీ పాసై ఉండాలి. వయస్సు 45 సంవత్సరాల లోపు ఉండాలి.
- తెలుగు భాషపై కొంత పట్టు ఉండాలి.
- ఏదైనా ప్రముఖ పత్రిక జిల్లా డెస్క్‌లో కనీసం ఐదేళ్లు పనిచేసిన అనుభవం ఉండాలి.
- తెలుగు టైపింగ్, క్వార్క్ ఎక్స్‌ప్రెస్, అడోబ్ ఫొటోషాప్‌లో నైపుణ్యం ఉండాలి.
- అనుభవం, అర్హతల ప్రాతిపదికన వేతనం ఉంటుంది.

మీ ఫొటో, పూర్తి బయోడేటా, గతానుభవం తాలూకు వివరాలతో హాజరు కండి

వాక్ ఇన్ ఇంటర్వ్యూ తేదీ
12.08.2024
సమయం
ఉదయం 10.00 గంటలకు

వివరాలకు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్
9985410678

చిరునామా: ఆంధ్రజ్యోతి బిల్డింగ్స్, తిరుమల హిల్స్, అప్పన్నపల్లి, మహబూబ్‌నగర్

మళ్లీ బస్సు లొల్లి

- మర్రికుంట నుంచి గోపాల్‌పేట వరకు బస్సు ప్రారంభం
- గతంలో చిన్నారెడ్డి ప్రారంభించబోగా ఎమ్మెల్యే లేరని వాయిదా
- ఇప్పుడు చిన్నారెడ్డి లేకుండానే ఎమ్మెల్యే చేత ప్రారంభం
- ప్రొటోకాల్‌కు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు: చిన్నారెడ్డి వర్గీయులు

వనపర్తి టౌన్, ఆగస్టు 7: వనపర్తిలో బస్సు లొల్లి మళ్లీ మొదలైంది. పట్టణ ప్రజలకు, మెడికల్ కళాశాల సిబ్బందికి రవాణా పరమైన ఇబ్బందులు కలుగుతున్నాయన్న ఉద్దేశంతో మర్రికుంట నుంచి గోపాల్‌పేటకు ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పించేందుకు ఆర్టీసీ అధికారులు సిద్ధమయ్యారు. అందుకోసం రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి గత నెలలో ప్రారంభించాలనుకున్న కార్యక్రమం స్థానిక ఎమ్మెల్యే లేరనే కారణంతో వాయిదా పడింది. మెడికల్ కళాశాల దగ్గర దాదాపు గంట సేపు నిరీక్షించిన చిన్నారెడ్డి బస్సు ప్రారంభించకుండానే వెనుదిరిగారు. అదే బస్సును ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి చేతుల మీదుగా బుధవారం ప్రారంభించేందుకు ఆర్టీసీ అధికారులు ఏర్పాట్లు చేశారు. దీంతో చిన్నారెడ్డి వర్గీయులు కొందరు ఉదయాన్నే ఆర్టీసీ డిపో దగ్గరికి చేరుకున్నారు.


జెండా ఊపి, బస్సును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

ప్రొటోకాల్ ప్రకారం కేబినెట్ హోదాలో ఉన్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి లేకుండా బస్సును ఎలా ప్రారంభిస్తారని డిపో మేనేజర్ వేణుగోపాల్‌తో వాదనకు దిగారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు డిపో దగ్గరికి చేరుకుని, చిన్నారెడ్డి వర్గీయులను సముదాయించే ప్రయత్నం చేశారు. తాము బస్సు ఆపడానికి రాలేదని, చిన్నారెడ్డికి సమాచారం ఇచ్చారా? లేదా? అని తెలుసుకోడానికి మాత్రమే వచ్చామని బదులిచ్చారు. వీళ్లు మాట్లాడుతుండగానే బస్సును ప్రారంభించేందుకు మర్రికుంట వద్దకు తీసుకెళ్లారు.

టౌన్ ఎస్ఐతో వాగ్వాదం

కాంగ్రెస్ నాయకులు, చిన్నారెడ్డి వర్గీయులు కిరణ్‌కుమార్, యాదయ్య, ఎండీ బాబా, చీర్ల జనార్దన్, రాగి వేణు, వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు డిపో మేనేజర్‌తో మాట్లాడుతుండగా పట్టణ ఎస్ఐ జయన్న డిపో దగ్గరికి చేరుకున్నారు. వారిని చెదరగొట్టే ప్రయత్నం చేశారు. దాంతో ఎస్ఐ, చిన్నారెడ్డి వర్గీయుల మధ్య వాదన చోటు చేసుకుంది. ఏదైనా ఉంటే మీరుమీరు చూసుకోవాలని, జరుగుతున్న కార్యక్రమానికి మాత్రం అడ్డుతగలడం సరికాదని ఎస్ఐ అన్నారు. సీఐ వచ్చి, వారిని సముదాయించి అక్కడి నుంచి పంపించారు. ఈ విషయమై చిన్నారెడ్డి వర్గీయులను వివరణ కోరగా.. తమ నాయకుడు చిన్నారెడ్డి పట్ల ఉద్దేశపూర్వకంగా కనీసం మర్యాద ఇవ్వకుండా పోలీసులు దురుసుగా ప్రవర్తించారని అన్నారు. పట్టణ ఎస్ఐ తమపైనా, తమ నాయకుడిపైనా అక్కసు వెళ్లగక్కాడని, ఏకపక్షంగా వ్యవహరించారని చెప్పారు. ఎస్ఐ తీరుపై రాష్ట్ర డీజీపీని కలిసి ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

బస్సు నడిపిన ఎమ్మెల్యే

వనపర్తి పట్టణంలోని మర్రికుంట నుంచి గోపాల్‌పేట వరకు ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సును ఎమ్మెల్యే మేఘారెడ్డి బుధవారం ప్రారంభించారు. మర్రికుంట నుంచి బాలానగర్ వరకు బస్సును స్వయంగా నడిపారు.

ఆంధ్రజ్యోతి దినపత్రికలో...
ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు
ఈ క్రింది నెంబర్లకు సంప్రదించగలరు.

మహబూబ్‌నగర్ : 9985411175, 9985403259
నాగర్‌కర్నూల్ : 9985410905
కల్వకుర్తి : 9985403252
వనపర్తి : 9985403242
గద్వాల : 9985403238
నారాయణపేట : 9985411463
మరిన్ని వివరాలకు సంప్రదించండి
9985411365

ఇరువర్గాల మధ్య ఘర్షణ, కేసులు నమోదు

అలంపూర్ చౌరస్తా, ఆగస్టు 7 : జోగుళాంబ గద్వాల జిల్లా ఉండవల్లి మండల కేంద్రంలో బుధవారం ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణలో ఒకరిపై ఒకరు కేసులు పెట్టుకున్నారు. ఎస్సై శ్రీనివాస్‌నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన జైపాల్‌రెడ్డి ఇంటి సమీపాన ఓ ఆలయానికి చెందిన స్థలంలో కుర్వ బీచుపల్లి కుటుంబ సభ్యులను తిరగవద్దని హెచ్చరించాడు. దీంతో జైపాల్‌రెడ్డి, బీచుపల్లి మధ్య వాగ్వాదం జరిగింది. తిరిగి బుధవారం కుర్వ బీచుపల్లి, ఆయన కుటుంబ సభ్యులందరూ జైపాల్‌రెడ్డి ఇంటి వద్దకు వెళ్లి ఘర్షణ పడ్డారు. ఆ తర్వాత ఇరువర్గాలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసులు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

రేపే బ్రహ్మాండమైన విడుదల



PVR పెంటగాన్‌మాల్ - పంజాగుట్ట 10.15am | INOX నెక్లెస్ సత్య - కావాడిగూడ 11.00am
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.55am | 1.15pm
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 10.40am | 4.40pm
PVR ఐనాక్స్ - ముసారాంబాగ్ 11.05am | 11.30am
INOX - మలేసియా టౌన్‌షిప్ 11.10am | 10.30am
PVR ఎస్ఆర్ - వరంగల్ 4.40pm | PVR - నిజామాబాద్ 5.20pm
SRI LAKSHMI PICTURES RELEASE 9885291789

రేపే బ్రహ్మాండమైన విడుదల

ALL TIME CLASSIC MOVIE



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
7.30,11.00,6.00,9.30
శాంతి 70 - నారాయణగూడ 7.30,11.00,2.15,6.00,9.30
దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 7.30am
సంధ్య 35ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 8.00,6.00,9.15
సంధ్య 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 8.00am
GLOBAL CINEMAS RELEASE

రేపే బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.30am
SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

రేపే బ్రహ్మాండమైన విడుదల

విజయ్ సేతుపతి, సమంత, పుష్ప ఫేమ్ ఫహద్ ఫాసిల్, రమ్యకృష్ణ, మిస్కిన్ నటించిన భారీ చిత్రం
VIJAY SETHUPATI IN DIFFERENT CHARACTER



మహాలక్ష్మి 70 ఎంఎం - కొత్తపేట | మెట్రో 70ఎంఎం - బహదూర్‌పుర 11.00,2.00,6.00,9.00
LACHHURAM PRODUCTIONS 9848028739

రేపే బ్రహ్మాండమైన విడుదల



రేపే బ్రహ్మాండమైన విడుదల



మహాలక్ష్మి 70 - కొత్తపేట 11.15,2.30 | తారకరామ 70 - ఇసిఐఎల్ 11.15am
NOX జీవిఎస్ఎం - మదీనగూడ 2.45pm | 10.55am
ఇనార్బిట్ మాల్ - కూకట్‌పల్లి 4.45pm | 1.30pm
మంత్రామాల్ - అత్తాపూర్ 12.00pm | లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 2.15pm
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 2.30pm | మూవీమాక్స్ - మాలాని 7.00pm
7.20pm | ఎ.ఎస్.సినిమాస్ - చందానగర్ 10.30pm
RUSHIKESHWAR FILM DISTRIBUTORS 9849076540

రేపే బ్రహ్మాండమైన విడుదల



INOX జీవిఎస్ఎం - మదీనగూడ 5.10pm
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 1.40pm
INOX ఐలోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 1.45pm
ONE MEDIA THRO GANESH BHARI 9296509333



దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
SURAKSH ENTERTAINMENT MEDIA 9133164555

రేపే బ్రహ్మాండమైన విడుదల




సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 2.15pm
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.40am | గలేరియా - పంజాగుట్ట 11.05am
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
RAJENDRA FILMS 9848162553

రేపే బ్రహ్మాండమైన విడుదల



PVR పెంటగాన్‌మాల్ - పంజాగుట్ట 10.45am | జీవిఎస్ఎం - మదీనగూడ 7.50pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 5.45pm | నెక్లెస్ సత్య - కవాడిగూడ 2.45pm
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 11.45am | ఐలోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 11.30am
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 12.10pm
SHIVA SAI FILMS THRO NTR CINEMAS 9030161717

SUPER HIT నేడే చూడండి



PVR ప్రసాద్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.20am | 7.35pm
PVR పెంటగాన్‌మాల్ - పంజాగుట్ట 8.00pm | 10.40am
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 5.00pm | 10.35am
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 4.40pm | 4.30pm
PVR ఐకాన్ 4.50pm | 10.40pm
PVR 5.20pm | 10.40pm
NOX జీవిఎస్ఎం - మదీనగూడ 2.05pm | 5.10pm
NOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 1.25pm | మూవీమాక్స్ - మాలాని 1.00pm
మంత్రామాల్ - అత్తాపూర్ 5.25,11.15 | ఎ.ఎస్.సినిమాస్ - చందానగర్ 4.35pm
PVR INOX PICTURES RELEASE: 9963883444

రేపే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00am
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

రేపే బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

విద్యుదాఘాతానికి గురై మహిళ మృతి

తెలకపల్లి, ఆగస్టు 7 : విద్యుదాఘాతానికి గురై మహిళ మృతి చెందిన సంఘటన నాగర్‌కర్నూల్ జిల్లా తెలకపల్లి మండలం గౌరారం గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్సై నరే ష్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన భాగ్య మ్మ(50) మంగళవారం రాత్రి బాత్‌రూమ్‌లో ఉన్న వాటర్ హీటర్‌ను తీసేందుకు వెళ్లి విద్యుదాఘాతానికి గురై మృతి చెందింది. మృతురాలి కూతురు నవ్యశ్రీ బుధవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

గద్వాల, ఆగస్టు 7 : మండల పరిధిలోని మదనపల్లి గ్రా మానికి చెందిన తెలుగు రవి(40) చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. ఏఎస్సై వెంక టేష్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల ఐదో తేదీన పుటాన్‌పల్లి స్టేజీ సమీ పంలో రవి రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. తీవ్రంగా గా యపడిన అతనికి గద్వాలలో ప్రథమచికిత్స నిర్వహించి క ర్నూల్‌కు తరలించారు. చికిత్స పొందు తూ బుధవారం తెల్లవారుజామున మృతి చెందాడు. మృతుడి అల్లుడు రామచం ద్రుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై తెలిపారు. మృతుడికి భార్యతో పాటు, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

కారు, బైక్ ఢీ.. ఒకరికి గాయాలు

వెల్దండ, ఆగస్టు 7 : నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండల కేంద్ర సమీపంలో హైదరాబాద్ - శ్రీశైలం ప్రధాన రహదారిపై బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదం లో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆమ నగల్లు వైపు నుంచి కల్వకుర్తి వైపు బైక్‌పై వస్తున్న వంగూరు మండలం మాసి నోనిపల్లి గ్రామానికి చెందిన శివను హైదరాబాద్ వైపు వెళుతున్న కారు ఢీకొట్టింది. బైక్‌పై ఉన్న శివకు తీవ్ర గాయాలు కాగా స్థానికంగా ఉన్న ప్రైవేటు ఆస్పత్రికి చి కిత్స నిమిత్తం తరలించారు. ప్రమాద ఘటనపై తమకెలాంటి ఫిర్యాదు రాలేదని పోలీసులు తెలిపారు.







అర్హులందరికి రుణమాఫీ

» ఐవోబీ బ్రాంచిని సందర్శించిన మంత్రి జూపల్లి



మేనేజర్‌తో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

వీపనగండ్ల, ఆగస్టు 7 : అర్హులైన ప్రతీ ఒక్కరికి రుణమాఫీ జరుగుతుందని, రైతులు ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నా రు. బుధవారం మండల కేంద్రంలోని ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకును మంత్రి సందర్శించారు. ఈ బ్యాంకులో రుణమాఫీ కావటం లేదన్న విషయంపై బ్యాంకు మేనేజర్‌తో ఆరా తీశారు. లక్ష లోపు రుణాలు ఉన్నవారు 2,972 మంది ఉంటే 1,167 మందికి రుణమాఫీ జరిగిందని, లక్షన్నర లోపు రుణాలు ఉన్నవారు 1,055 మంది ఉంటే 500 మందికి రుణమాఫీ జరిగిందని మేనేజర్ తెలిపారు. మిగతా వారికి ఎందుకు కాలేదని మంత్రి ప్రశ్నించారు. చాలామందికి ఐవోబీలో రుణమాఫీ జరగలేదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో ఫోన్‌లో మాట్లాడారు. సాంకేతిక లోపాలను సరి చేసి అర్హులైన ప్రతీ ఒక్కరికి రుణమాఫీ జరుగుతుందని తెలిపారు. బ్యాంకు అకౌంట్, ఆధార్ కార్డులో ఉన్న పేరు తేడా ఉండడం, ఆధార్ లింకు లేకపోవడం వంటి సాంకేతిక సమస్యల వల్ల రాలేదని మేనేజర్ తెలిపారు. రెండు లక్షల వరకు రుణాలు తీసుకున్న 484 మంది రైతు ల సమస్యలు ఉంటే ప్రభుత్వం మాఫీ చేసేలోపే లోపాలను సరి చేసి పంపిం చాలని మంత్రి ఆదేశించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బీరయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు నక్క విష్ణు, సింగిల్ విండో మాజీ చైర్మన్ బాల్ రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, వెంకటయ్య, వెంకట్‌రెడ్డి, మహేష్, గోపి తదితరులున్నారు.

పచ్చదనం, పరిశుభ్రతకు కృషి చేయాలి

» రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి శరత్



ఇంకుడు గుంతను పరిశీలిస్తున్న శరత్, కలెక్టర్ బదావత్ సంతోష్

మన్ననూర్, ఆగస్టు 7 : పట్టణ ప్రాంతా ల నుంచి మొదలుకొని పల్లెల దాకా.. అధికారుల నుంచి ప్రజా ప్రతినిధులు, ప్రజలందరి భాగ స్వామ్యంతోనే పచ్చదనం, పరిశుభ్రతకు కృషి చేయాలని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి శరత్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో పాల్గొనేందుకు నాగర్ కర్నూల్ జిల్లా పరిధిలోని మాచారం గ్రామంలో కలెక్టర్ బదావత్ సంతోష్‌తో కలిసి బుధవారం పర్యటించారు. జిల్లా ప్రత్యేక అధికారిగా నల్లమలకు వచ్చినటు వంటి శరత్‌ను మన్ననూరు అటవీ అతిథిగృహంలో డీఎఫ్‌వో రోహిత్‌గోపిడి కలెక్టర్ ఆధ్వర్యంలో పూల బొకేతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సంద ర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు మాచారం గ్రామంలో మొక్కలు నాటారు. అనంతరం గ్రామం లోని చెంచులతో మాట్లాడిన శరత్ వారి సమస్యల ను అడిగి తెలుసుకొని పరిష్కారానికి అధికారులను ఆదేశించారు. ఆ తర్వాత గ్రామంలోని కమ్యూనిటీ భవనం వద్ద నిర్మించిన ఇంకుడు గుంతను పరిశీలించారు. నీళ్లు ఇంకుడు గుంతలోకి వచ్చేలా చేయడంపై అధికారులను అభినందించారు. ఇలాంటి ఇంకుడు గుంతలను గ్రామంలో ప్రతీ ఒక్కరూ నిర్మించుకోవాలని కోరారు. నర్సరీని పరిశీలించి, కావల్సిన మొక్కలన్నీ నర్సరీకి తెప్పించి ప్రతీ ఒక్కరికి మొక్కలను పంపిణీ చేయాలని ఉపాధి హామీ అధికారులను ఆదేశించారు. డంపింగ్ యార్డును పరిశీలించి తడి, పొడి చెత్తను వేర్వేరుగా చేయాలని పంచాయతీ అధికారులకు సూచించారు. అందరి కృషితో గ్రామాల్లో పరిశుభ్రత, పచ్చదనం సాధ్యపడుతుందని, జిల్లాను పచ్చదనంగా తీర్చిదిద్దడమే మనందరి ముందున్న లక్ష్యమని అన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో దేవసహాయం, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి చిన్న ఓబులేష్, జిల్లా పంచాయతీరాజ్ అధికారి కృష్ణ, ఎంపీడీవో బాలచంద్రసృజన్, ఇన్ చార్జి తహసీల్దార్ రఘూఫ్, మండల గణాంకాధికారి జావేద్, ఎంపీవో వెంకటయ్య, ఐటీడీఏ ఏవో జాఫర్, ఉపాధి హామీ ఏపీవో రఘు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

గద్వాల, అమరచింత నేతన్నలకు అవార్డులు



మంత్రి చేతులమీదుగా అవార్డును అందుకుంటున్న బావండ్ల వెంకటేష్

అమరచింత/గద్వాల, ఆగస్టు 7 : జోగు ళాంబ గద్వాల జిల్లాతో పాటు, వనపర్తి జిల్లా అమరచింత చేనేత కార్మికులు రాష్ట్ర స్థాయి కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డును అందుకున్నారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా బుధవారం హైదరాబాద్‌లోని పీపుల్ ప్లాజాలో చేనేత కార్మికుల సద స్సు నిర్వహించారు. రాష్ట్రంలో చేనేత కళాకారు లకు ఇచ్చే కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డు కు అమరచింతకు చెందిన చేనేత కార్మికు లు గాజుల వెంకటేష్, చిన్ని సీతారాములు, హ్యాండ్లూమ్ క్లస్టర్ చెందిన తిప్పడంపల్లి గ్రామవాసి పెరిమల సత్యన్నలతో పాటు, గద్వాలకు చెందిన బావండ్ల వెంకటేష్‌లు ఎంపికయ్యారు. హైదరాబాద్‌లో నిర్వ హించిన చేనేత కార్మికుల సదస్సులో రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా అమరచింతకు చెందిన ముగ్గురు, గద్వాల కు చెందిన చేనేత కార్మికుడు అవార్డుతో పాటు, ఒక్కొక్కరు రూ.25 వేల నగదును అందుకున్నారు. రాష్ట్ర స్థాయి అవార్డు అందుకున్న నేత కార్మికులకు అమరచింతతో పాటు, గద్వాలకు చెందిన చేనేత కార్మికులు, సహకార సంఘం పాలక మండలి సభ్యులు అభినందనలు తెలిపారు.

హెచ్‌సీఏ త్రీడే లీగ్‌లో జిల్లా జట్టు జోరు

» 370 పరుగులు చేసిన క్రికెటర్లు
» సెంచరీతో రాణించిన డేవిడ్ క్రిపాల్



సెంచరీ సాధించిన డేవిడ్ క్రిపాల్

మహబూబ్‌నగర్ స్పోర్ట్స్, ఆగస్టు 7 : హైదరా బాద్ క్రికెట్ అసోసియేషన్(హెచ్‌సీఏ) త్రీడే లీగ్ టోర్నీలో మహబూబ్‌నగర్, కల్స క్లబ్ జట్ల మ్యా చ్ హోరాహోరీగా కొనసాగుతోంది. బుధవారం రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ గ్రౌండ్-1లో ఆట రెండోరోజు కల్స జట్టు ఓవర్ నైట్ స్కోర్ 351 పరుగులతో ఇన్నింగ్స్ ప్రారంభించింది. ఇందులో 31 పరుగులు జోడించి 382 పరుగులకు ఆలౌట్ అయ్యింది. మహబూబ్‌నగర్ జట్టు 90 ఓవర్లలో ఎనిమిది వికెట్ల నష్టానికి 370 పరుగులు చేసింది. జిల్లా జట్టులో డేవిడ్‌క్రిపాల్ 118 బంతుల్లో 11 ఫోర్లు, ఒక సిక్స్‌తో సెంచరీ (103) సాధించగా, ఖాసీం నాలుగు ఫోర్లు, మూడు సిక్స్‌లతో హాఫ్ సెంచరీ(72) పరుగులు, ఎ.శ్రీకాంత్ హాఫ్ సెంచరీ 54 పరుగులు చేశారు. అబ్దుల్‌రఫె 35, గణేష్ 35, అరుణ్ 32 పరుగులు చేశారు. కల్స జట్టు బౌలర్లలో శశాంక్‌వర్మ మూడు, చిరాగ్ యాదవ్ రెండు వికె ట్లు తీ శా రు. మొ ద టి ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్లు తీ సి న అరుణ్‌కుమార్, సెం చ రీ తో రాణించిన డేవిడ్ క్రిపాల్, హాఫ్ సెంచరీలు చేసిన ఖాసీం, ఎ.శ్రీకాంత్ లను జిల్లా క్రికెట్ సంఘం ప్రధాన కార్యదర్శి పట్ల రాజశేఖర్ తదితరులు అభినందించారు.

ఉమ్మడి జిల్లాలో భారీ వర్షం

» గట్టులో 12.6 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు



వర్షంతో దెబ్బతిన్న పర్దిపూర్ గ్రామ తాత్కాలిక రహదారి

గద్వాల/గట్టు/నారాయణపేట/నాగర్‌కర్నూల్ టౌన్/వనపర్తి అర్బన్/ఊట్కూర్/అయిజ, ఆగస్టు 7 : ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా మంగళవారం రాత్రి భారీ వర్షం కురిసింది. దీంతో వర్షపాతం గణ నీయంగా నమోదైంది. జోగుళాంబ గద్వాల జిల్లా అంతటా వర్షం దంచికొట్టింది. చాలారోజుల తర్వాత వర్షం కురువడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గట్టు లో 12.6 సెంటీమీటర్ల వర్షం కురవడంతో చెరువులు, కుంటల లోకి నీళ్లు వ చ్చాయి. కొన్ని చోట్ల పంటపొలాలు కోతలకు గుర య్యాయి. రాజోలిలో 7.48 సెంటీమీటర్లు, అయిజలో 6.6, ఇటిక్యా లలో 5.5 మల్దకల్‌లో 5.2, వడ్డే పల్లిలో 5.08, మానవపాడులో 4.18 అలంపూర్‌లో 3.58, ఉండవెల్లిలో 3.45, కేటీదొడ్డిలో 2.5 గద్వా లలో 1.88 సెంటీమీటర్ల వర్షం కురిసింది. నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండలంలో 71.4 మి.మీ. వర్షపాతం నమోదైంది. నర్వలో 64.2 మి.మీ., మాగనూర్ మండలంలో 52.6, మక్తల్ లో 51.8, దామరగిద్దలో 42.4 మి.మీ. వర్షపాతం నమోదైంది.

వనపర్తి జిల్లా గోపాల్‌పేట మండలంలో 71.5 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. వనపర్తిలో 71.0, కొత్తకోటలో 67.0, ఘణపూర్ 53.5, మదనా పూర్ 52.5, పెద్దమందడి 49.3, పానుగల్ 47.0, రేవల్లి 42.8, ఆత్మకూరు 40.5, చిన్నంబావి 37.3, అమరచింత 29.0, పెబ్బేరు 20.0, శ్రీరంగాపూర్ 16.3, వీపనగండ్ల 13.5 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. నాగర్‌కర్నూల్ జిల్లా లింగాల మండలంలో 64.6 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. బల్మూరులో 63.2, అచ్చంపేటలో 60.2, తాడూరులో 48.0, పెద్ద కొత్తపల్లిలో 46.2, పదరలో 41.6, కల్వకుర్తిలో 38.2, బిజినేపల్లిలో 36.8, తెల్కపల్లిలో 35.6, కోడేరులో 34.4, చారకొండలో 33.2, నాగర్‌కర్నూల్‌లో 32.8, ఉప్పునుంతలలో 31.2, వంగూరులో 28.0, కొల్లాపూర్‌లో 21.2 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. ఊట్కూర్/అయిజ : ఊట్కూర్ మండలంలో మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న ఇడ్లూర్ పెద్దవాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. పెద్ద ఎత్తున నీరు రావడంతో అధికారులు నాగిరెడ్డిపల్లి, మల్లెపల్లి , సోమేశ్వర్‌బండ గ్రామాల రైతులను అప్రమత్తం చేశారు. అలాగే పులిమామిడి, మగ్దుంపూర్, బిజ్వార్, ఎడవెల్లి, పెద్దపొర్ల, చిన్నపొర్ల, మల్లెపల్లి గ్రామాల్లోని చెరువులు అలుగు పారుతుండటంతో మల్లెపల్లి గ్రామానికి వెళ్లే రోడ్డుపై రాకపోకలు నిలిచిపోయాయి. మల్లెపల్లి, చిన్నపొర్ల, కొల్లూర్, పెద్దపొర్ల, తిప్రస్‌పల్లి గ్రామాల పంట పొలాల్లో భారీగా నీరు నిలిచిపోయాయి. అదేవిధంగా, అయిజ మండలంలో పంట పొలాలు చిన్నపాటి కోతకు గురయ్యాయి. ఇళ్ల మధ్యన, పాఠశాలల ముందు నీరు నిలిచాయి. మట్టి రోడ్లు కోతకు గురయ్యాయి.

హత్యాయత్నం కేసులో నిందితుడికి జైలుశిక్ష

జడ్చర్ల, ఆగస్టు 7 : హత్యాయత్నం చేసిన నిందితుడికి నాలుగు సంవత్సరాల జైలుశిక్షతో పాటు, రూ.వెయ్యి జరి మానాను న్యాయమూర్తి ఇందిర విధించారని జడ్చర్ల సీఐ ఆదిరెడ్డి తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. మహ బూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలంలోని ఈర్లపల్లి గ్రామంలో పట్నం నరేందర్, రాములు అనే ఇద్దరు వ్యక్తులకు చెందిన వ్యవసాయ పొలాన్ని అదే గ్రామానికి చెందిన కేతావత్ నారా యణకు కౌలుకు ఇచ్చారు. నారాయణపై కోపంతో ఉన్న అదే గ్రామానికి చెందిన హర్యానాయక్ అనే వ్యక్తి కౌలు పొలం లోని చెట్లను నరికివేశాడు. పొలం యజమానులు రాములు, నరేందర్‌లు పొలం వద్దకు వచ్చిన సందర్భంలో నారా యణపై పాతకక్షలు మనసులో పెట్టుకున్న హర్యానాయక్ కత్తితో దాడి చేసి హత్యాయత్నం చేశాడు. ఘటనపై జడ్చర్ల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్సై లెనిన్ కేసు నమో దు చేశారు. మహబూబ్‌నగర్‌లోని సబ్ కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టి పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజుగౌడ్ వాదనలు వినిపిం చగా, ప్రాసిక్యూషన్ వాదనలతో ఏకీభవించిన న్యాయమూర్తి ఇందిర హత్యాయత్నానికి పాల్పడిన నిందితుడు హర్యానా యక్‌కు నాలుగు సంవత్సరాల జైలుశిక్ష, రూ.వెయ్యి జరి మానా విధిస్తూ తీర్పు చెప్పారని సీఐ ఆదిరెడ్డి వివరించారు. కేసులో సీడీవోగా యాసిన్, లైజన్‌గా సురేందర్‌గౌడ్‌లు వ్యవ హరించారని పేర్కొన్నారు.

ఆర్‌ఎంపీ డాక్టర్ ఆత్మహత్య



భాస్కర్(ఫైల్)

గద్వాల, ఆగస్టు 7 : జోగుళాంబ గద్వాల జిల్లా పరిధిలోని జమ్మిచేడు గ్రామానికి చెందిన ఆర్‌ఎంపీ డాక్టర్ భాస్కర్(48) బుధవారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గ్రామస్థులు, ఏఎస్సై వెంకటేష్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలో ఆర్‌ఎం పీగా క్లినిక్ నిర్వహిస్తున్న భాస్కర్‌పై ఐదేళ్ల క్రితం డ్రగ్ ఇన్‌స్పె క్టర్ కేసు నమోదు చేశారు. అప్పటి కేసు కోర్టులో పెండింగ్‌లో ఉండటం.. ఆ కేసు గురించి పదేపదే ఆలోచించడంతో పాటు, ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ సమస్యలు చుట్టుముట్టాయి. ఆం దోళనకు గురైన భాస్కర్ క్షణికావేశంలో ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. అంతకుముందు హైదరాబాద్‌లో పిల్లలతో కలిసి ఉన్న భార్య శిరీషకు ఫోన్ చేసి తన బాధలను వ్యక్తం చేశాడు. ఆమె ధైర్యం చెప్పి గ్రామంలోనే ఉం టున్న భర్త తరుపు కుటుంబీకులకు సమాచారం ఇచ్చేలోపే ఆత్మహత్యాయత్నానికి పాల్ప డ్డాడు. కుటుంబీకులు ఆసుపత్రికి తరలించేలోపే మృతి చెందాడు. భార్య శిరీష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

కేటీదొడ్డి, ఆగస్టు 7 : రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన జోగుళాంబ గద్వాల జిల్లా కేటీదొడ్డి మండలం నందిన్నె గ్రామ శివారులో చోటు చేసుకుంది. ప్రత్యక్ష సాక్షులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం కర్ణాటకలోని సింగనేడి గ్రామానికి చెందిన పెద్ద నర్సింహులు(50) ద్విచక్ర వాహనంపై కేటీదొడ్డి వైపు వస్తుండగా ముందు వీల్స్‌ను వేసుకుని వెళ్తున్న ట్రాక్టర్‌ను ఓవర్‌టేక్ చేసి వెళ్లే క్రమంలో ట్రాక్టర్‌పై ఉన్న వీల్స్ తగిలి పెద్ద నర్సింహులు కిందపడిపోయాడు. అదే సమయంలో గద్వాల నుంచి రాయచూరుకు వెళ్తున్న గద్వాల ఆర్టీసీ బస్సు కిందపడిపోయిన వ్యక్తి పైనుంచి వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఆర్టీసీ బస్సును, ట్రాక్టర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

బైక్ అదుపు తప్పి వ్యక్తి మృతి

వడ్డేపల్లి, ఆగస్టు 7 : బైక్ అదుపు తప్పి కింద పడడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన జోగుళాంబ గద్వాల జిల్లా వడ్డే పల్లి మండలం జూలకల్ స్టేజీ సమీపంలో చోటు చేసుకుంది. ఎస్సై సంతోష్ తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని కొంకల గ్రామానికి చెందిన రేపల్లె రామకృష్ణ(42) మంగళవా రం రాత్రి వర్షం పడుతుండగా వెంకట్రామ్‌నగర్ నుంచి సొం త గ్రామానికి బైక్‌పై బయలుదేరాడు. జూలకల్ స్టేజీ సమీపం లో బైక్ అదుపు తప్పడంతో రోడ్డు పక్కన పడి పోయాడు. బుధవారం తెల్లవారుజామున అటుగా వెళ్తున్న వారు గమ నించి విషయాన్ని కుటుంబీకులు, పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని అలంపూర్ ఆస్పత్రికి తరలించారు. మృతుడి భార్య జమ్మ కృ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

లేగదూడను ఎత్తుకెళ్లి చంపి తిన్న తోడేలు

» వసురాంతండాలో గిరిజనుల భయాందోళన

బిజినేపల్లి, ఆగస్టు 7 : వ్యవసాయ పొలంలోని పశువుల పాకలో కట్టేసిన లేగదూడను గుర్తు తెలియని అటవీ జంతువు దాడి చేసి చంపి తిన్న సంఘటన నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలం వసురాంతండాలో చోటు చేసుకుంది. బాధిత రైతు మాన్యానాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. రోజుమాదిరిగానే బుధవారం ఉదయం పొలంలోని పశువుల పాకలో కట్టేసిన పశువులకు మేత వదిలేందుకు వెళ్లాడు. పాకలో లేగదూడ కనిపించక పోవడంతో చుట్టుపక్కల వెతకగా జొన్న చేనులో అటవీ జంతువు దాడి చేసి సగం తిని వదిలేసిన లేగదూడ కళేబరం కన్పించింది. చిరుత దాడి చేసిందని అనుమానించి ఫారెస్టు అధికారులకు సమాచారం ఇచ్చాడు. అధికారులు ఘటనా స్థలానికి చేరుకొని అక్కడ ఉన్న పాదముద్రలు, లేగదూడపై దాడి చేసిన విధానాన్ని బట్టి తోడేలు దాడి చేసినట్లు వారు తెలిపారు. అడవికి దగ్గరగా పొలాలు ఉన్న రైతులు తమ పశువులను ఇంటి వద్ద కట్టేసు కోవాలని సూచించారు. అటవీ జంతువుల సంచారం ఉన్నందున్న సమీప రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ ఎఫ్‌ఎస్‌వో చంటి సూచించారు. బాధిత రైతుకు నష్ట పరిహారం ఇప్పించి ఆదుకోవాలని గ్రామస్థులు కోరారు.

కొండేడు గ్రామ శివారులో...

జడ్చర్ల : మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలం కొండేడు గ్రామ శివారులో వ్యవ సాయ పొలం వద్ద కట్టేసిన దూడను అడవి జంతువు చంపేసి తిన్న సంఘటన మంగళ వారం మధ్యరాత్రి చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన అర్జున్ అనే రైతు తన పశువు లను పొలం వద్ద కట్టేసి ఇంటికి వెళ్లాడు. బుధవారం ఉదయం పొలానికి వెళ్లి చూడగా దూడ చనిపోయి ఉంది. అడవి జంతువు దాడి చేసి చంపి వేసినట్లుగా ఉందని గుర్తిం చా డు. దూడను హైనా చంపి ఉంటుందన్న అనుమానాన్ని గ్రామస్థులు వ్యక్తం చేస్తున్నారు.

పట్టపగలు రెండు ఇళ్లలో చోరీ

నారాయణపేట న్యూటౌన్, ఆగస్టు 7 : నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఒకటో వార్డు బారంకుంటలో పట్టపగలు రెండు ఇళ్లల్లో చోరీలు జరిగాయి. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని కోనంగేరి రవి భార్య బుధవారం ఇంటికి తాళం వేసి అం గన్‌వాడీ కేంద్రంలో ఉన్న బాబును తీసుకొచ్చేందుకు వెళ్లింది. అరగంట తర్వాత ఇంటికి రాగా తాళాలు విరగ్గొట్టి ఉన్నాయి. లోపలికి వెళ్లి చూడగా బీరువాలో ఉన్న రూ.22 వేలు నగదు, పది తులాల వెండి ఆభరణాలు అపహరణకు గురయ్యాయి. ఘటన గురించి భా ర్య రవికి సమాచారం ఇవ్వడంతో ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు ఘట నా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. ఇదిలా ఉండగా మంగళవారం ఇదే కాలనీలో గజ్జలి రాము పొలానికి వెళ్లగా, భార్య లక్ష్మి ఇంటికి తాళం వేసి కూరగాయల విక్రయానికి వెళ్లింది. సాయంత్రం ఇంటికి వచ్చేసరికి తాళాలు పగలగొట్టి బీరువాలో ఉన్న రూ.రెండు లక్షల నగదు, ఎనిమిది మాసాల బంగారు ఆభరణాలు చోరీకి గురయ్యాయి. బాధితులు పో లీసులకు ఫిర్యాదు చేశారు. వరసగా రెండు రోజులు బారంకుంటలో చోరీలు జరగడంతో ఆ ప్రాంత వాసులు ఆందోళన చెందుతున్నారు.

పాత కక్షలతోనే దారుణ హత్య

» పోలీస్ కస్టడీలో ముగ్గురు

వనపర్తి రూరల్, ఆగస్టు 7 : వన పర్తి జిల్లా పరిధిలోని నాగవరం శివా రులో మంగళవారం రాత్రి పాత కక్షల తో దారుణ హత్య జరిగింది. హత్యకు గురైన చింటు అనే వ్యక్తి ఎనిమిది నెల ల కిందటి వరకు వనపర్తి పట్టణంలో ని లక్ష్మీనరసింహ కాలనీలో ఉండేవా డు. చింటు, మహేందర్, సురేష్, రాఘ వేందర్, అంజి, బాలు ఇంకా ఇతర వ్యక్తులు ఒకే జంగాల కులానికి చెందిన వారు. వీరం దరూ లక్ష్మీనరసింహ కాలనీలో ఉంటూ ప్లాస్టిక్ కవర్లు సేకరిస్తు అమ్ముకుని జీవనాన్ని కొన సాగించేవారు. వీరందరి మధ్య ప్లాస్టిక్ డబ్బాలు సేకరించి అమ్ముకునే విషయంలో కాస్త మనస్పర్థలు వచ్చాయి. ఎనిమిది నెలల కిందట రాఘవేందర్, అంజిలకు దగ్గరి బంధువైన శ్రీనును తాగిన మైకంలో చింటు, శరత్, సూరిలు హత్య చేశారని అంజి, రాఘవేంద్రల ఫిర్యాదు మేరకు అప్పట్లో కేసు నమోదు అయ్యింది. అప్పటి నుంచి చింటు అతని తమ్ముడు మహేందర్, శరత్, సూరి హైదరాబాద్‌కు మకాం మార్చారు. అక్కడి నుంచి వీరి ముగ్గురు హైదరాబాద్ నుంచి వనపర్తి కోర్టుకు వచ్చి పోతుండేవారు. మంగళవారం వనపర్తి లక్ష్మీ నరసింహ కాలనీలో సూరి అక్క కుమారుడు శుభకార్యం ఉండడంతో వనపర్తికి వచ్చారు. గమనించిన రాఘవేందర్, అంజి మిగతా కొందరితో కలిసి వారితో మాయమాటలు కలుపు కొని నాగవరం శివారులోని సూర్యచంద్ర హైస్కూల్ వద్దకు తీసుకువెళ్లి మెడకు తాళ్లు బిగిం చి హత్య చేసినట్లు పలువురు ఆరోపణలు చేశారు. హత్య చేసింది 15 మంది వ్యక్తులని చింటు తమ్ముడు మహేందర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఘటనా స్థలానికి చేరు కున్న పోలీసులు ముగ్గురి నిందితులను అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు. హత్య కు సంబంధించి సీఐ నాగభూషణ్‌రావును వివరణ కోరగా అదుపులో ముగ్గురు ఉన్నారని.. ఆ ముగ్గురిని విచారణ చేసి హత్యకు పాల్పడిన వ్యక్తులను రిమాండ్ చేస్తామని చెప్పారు.

విద్యుదాఘాతానికి గురై మహిళ మృతి

తెలకపల్లి, ఆగస్టు 7 : విద్యుదాఘాతానికి గురై మహిళ మృతి చెందిన సంఘటన నాగర్‌కర్నూల్ జిల్లా తెలకపల్లి మండలం గౌరారం గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్సై నరే ష్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన భాగ్య మ్మ(50) మంగళవారం రాత్రి బాత్‌రూమ్‌లో ఉన్న వాటర్ హీటర్‌ను తీసేందుకు వెళ్లి విద్యుదాఘాతానికి గురై మృతి చెందింది. మృతురాలి కూతురు నవ్యశ్రీ బుధవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

గద్వాల, ఆగస్టు 7 : మండల పరిధిలోని మదనపల్లి గ్రా మానికి చెందిన తెలుగు రవి(40) చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. ఏఎస్సై వెంకటేష్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల ఐదో తేదీన పుటాన్‌పల్లి స్టేజీ సమీపంలో రవి రోడ్డు ప్రమాదా నికి గురయ్యాడు. తీవ్రంగా గా యపడిన అతనికి గద్వాలలో ప్రథమచికిత్స నిర్వహించి క ర్నూల్‌కు తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున మృతి చెందాడు. మృతుడి అల్లుడు రామచంద్రుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై తెలి పారు. మృతుడికి భార్యతో పాటు, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

కారు, బైక్ ఢీ.. ఒకరికి గాయాలు

వెల్దండ, ఆగస్టు 7 : నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండల కేంద్ర సమీపంలో హైదరా బాద్ - శ్రీశైలం ప్రధాన రహదారిపై బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆమనగల్లు వైపు నుంచి కల్వకుర్తి వైపు బైక్‌పై వస్తున్న వంగూరు మండలం మాసినోనిపల్లి గ్రామానికి చెందిన శి వను హైదరాబాద్ వైపు వెళుతున్న కారు ఢీకొట్టింది. బైక్‌పై ఉన్న శివకు తీవ్ర గాయాలు కా గా స్థానికంగా ఉన్న ప్రైవేటు ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ప్రమాద ఘటనపై తమకెలాంటి ఫిర్యాదు రాలేదని పోలీసులు తెలిపారు.

డీఐఈవోగా అంజయ్య బాధ్యతలు స్వీకరణ



డీఐఈవో అంజయ్యను సన్మానిస్తున్న సిబ్బంది

వనపర్తి రూరల్, ఆగస్టు7: వనపర్తి జిల్లా నూతన డీఐఈవోగా అంజయ్య బుధవారం బాధ్యతలు చేపట్టారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని గోపాల్‌పేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా పని చేస్తున్న అంజయ్యను డీఐఈవోగా నియమిస్తూ ఇంటర్ విద్య డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇంత వరకు డీఐఈవోగా ఉన్న రాధ ప్రభుత్వ జూనియర్ కళాశాల జడ్చర్ల (గర్ల్స్)కు బదిలీ అయ్యారు. నూతన బాధ్యతలు చేపట్టిన అంజయ్యకు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ నరేష్, సీనియర్ అసిస్టెంట్ రమేష్ బాబు, జూనియర్ అసిస్టెంట్ ఆనందం, టైపిస్టు శివకుమార్, రికార్డు అసిస్టెంట్ అబ్దుల్ సమీ, బాలరాజులు పాల్గొన్నారు.

'వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ఉపసంహరించుకోవాలి'

వనపర్తి రాజీవ్‌చౌరస్తా, ఆగస్టు7: కేంద్ర ప్రభుత్వం 44 సవరణలతో ప్రతిపాదించిన వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును తక్షణమే ఉపసంహరించుకోవాలని వక్ఫ్ వస్తుల రక్షణ కోఆర్డినేషన్ కమిటీ మాజీ సభ్యులు షేక్ జహంగీర్ బుధవారం డిమాండ్ చేశారు. సంస్కరణల పేరిట సవరణలు చేస్తూ వక్ఫ్ బోర్డు హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. బోర్డు అధికారాలు తగ్గించడం కోసమే ప్రయత్నం తప్ప దీని వల్ల ముస్లింలకు ఒరిగేదేమీ లేదని ఆయన అన్నారు. దేశంలో ఎక్కువ ఆస్తులు కలిగిన సంస్థగా లక్షల కోట్ల సంపద ఉన్నందువల్ల కేంద్ర ప్రభుత్వం దీనిపై కన్నేసిందని పేర్కొన్నారు. వక్ఫ్ బోర్డుకు ఉన్న అధికారులను పరిమితం చేసి నిర్వీర్యం చేస్తే రాజ్యాంగం మనకు కల్పించిన మత స్వేచ్ఛ హక్కును ఉల్లంఘించడమే అవుతుందని ఆయన అన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం వెనక్కి తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

చిన్నంబావి, ఆగస్టు7: మండల పరిధిలోని బెక్కెం గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో టీచర్స్ జయమ్మ, పుష్పావతి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ప్రత్యేక అధికారి రాఘవేంద్ర, పంచాయతీ కార్యదర్శి గోపాల్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు పోషక ఆహారం ఇవ్వడమే కాకుండా వ్యాధుల బారినపడకుండా భద్రతనిస్తుందని, మొదటి టీకాగా పని చేస్తాయన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎం రాధిక, ఆశా వర్కర్లు పుష్పావతి, గౌరమ్మ, గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలి

పెద్దమందడి/ఆత్మకూరు/ అమరచింత ఆగస్టు 7: విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించి వెనుకబడిన విద్యార్థుల ప్రగతిపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు అన్నారు. బుధవారం మండల పరిధిలోని వెల్టూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాలలో మౌలిక వసతు లు, విద్యా బోధన తదితర వాటిపై ఆరా తీసి విద్యార్థుల సామర్థ్యాన్ని పరిక్షించా రు. వెనుక బడిన విద్యార్థుల ఆయా తరగతుల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వ హించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఆయనతో పాటు పాఠశాల ప్రధానో పాధ్యాయులు భాణం విష్ణు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఆత్మకూరు పట్టణ కేంద్రంలోని జాతర మైదానం హై స్కూల్ బాలికల పాఠశాల జడ్పీ హెచ్‌ఎస్ పాఠశాలలను జిల్లా విద్యాధికారి గోవిందరాజులు తనిఖీ చేశారు. ఆయన వెంట ఎంఈవో భాస్కర్ సింగ్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్ రెడ్డి, బాలరాజు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అమరచింత ప్రభుత్వ హై స్కూల్‌ను డీఈవో గోవిందరాజు ఆ కస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు ప ట్టికను, తరగతి గదులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంఈవో భాస్కర్ సింగ్, ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి , ఉపాధ్యాయులు అగ్రిప్ప, దోమ శ్రీను, అనురాధ, వైడూర్య తదితరులు ఉన్నారు.

సాగునీటిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి



కురుమూర్తిరాయ మోటార్లను ఆన్ చేస్తున్న ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి

మదనాపురం, ఆగస్టు 7: సాగునీటిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి వ హించిందని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధు సూదన్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కురుమూర్తి రాయ ఎత్తిపోతల పథకం మోటార్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు సంవత్సరాలుగా లిఫ్టును ఎవరు పట్టించుకోకపోవడంతో మోటార్లు శిథిలావస్థకు చేరాయని అన్నారు. రెండు నెలల కిందట లిఫ్టును సందర్శించి సమస్యలను పరిష్కరించినట్లు తెలిపారు. అదేవిధంగా రైతులకు రుణమాఫీతో పాటు రైతు భరోసా, సన్న వడ్లకు రూ. 500 బోనస్ లభిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో లిఫ్టు అధ్యక్షుడు రాజవర్ధన్‌రెడ్డి, సత్యనారాయణగౌడ్, నాగరాజు, మహేందర్, లక్ష్మయ్య పాల్గొన్నారు.

మునిసిపాలిటీ పరిధిలో కులుషిత నీరు సరఫరా

పెబ్బేరు,ఆగసు 7: పెబ్బేరు మునిసిపాలిటీ కేంద్రంలో ఆరు రోజుల నుంచి నల్లాల ద్వారా కలుషిత నీరు రావడంతో ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారు. పట్టణ ప్రజలకు సరఫరా చేస్తున్న మంచినీరు నలుపు రంగులో వస్తుండడంతో ప్రజలు వాటిని తాగడానికి ఉపయోగించడం లేదు. అసలే వర్షాకాలం కావడంతో ఎలాంటి రోగాలు వస్తాయోనని భయపడుతున్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డు వెనుక భాగంలోని కాలనీలో నల్లాల ద్వారా వస్తున్న నీరు కలుషితమై నలుపు రంగులో వస్తున్నాయని ఆయా కాలనీల ప్రజలు వాపోతున్నారు. వెంటనే మునిసిపల్ అధికారులు స్పందించి మంచి నీటిని సరఫరా చేయాలని కోరుతున్నారు.

అమరచింతలో ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

అమరచింత, ఆగస్టు7: చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో బుధవారం అమరచింతలో జాతీయ చేనేత దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలో చేనేత కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం చేనేత సహకార సంఘంలో చేనేత వృత్తిపై ఆధారపడిన కార్మికులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో చేనేత సహకార సంఘం అధ్యక్షుడు మహంకాళి చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శి క్యామ శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు రామలింగం, కోశాధికారి పారుపల్లి ఉషన్న, డైరెక్టర్లు సాంబారి సత్యం, తిరుమల సరోజమ్మ, క్యామ కుమార్, రేవుల మురళి, బాలరాజు, శ్రీనివాసులు, లక్ష్మీదేవమ్మ ఉన్నారు.

తప్పిపోయిన వ్యక్తి అస్థికలు లభ్యం

ఖిల్లాఘణపురం, ఆగస్టు 7: మండల కేంద్రం గంగపుత్ర కాలనీకి చెందిన గాండ్ల చెన్నయ్య(68) మూడు నెలల క్రితం తప్పిపోయిన వ్యక్తికి సంబంధించిన ఆనవాళ్లు, అస్థికలు బుధవారం మండల కేంద్రం శివారు ప్రాంతమైన బొల్లగుట్ట ఫారెస్టు ప్రాంతంలో లభించినట్లు ఎస్ఐ శ్రీహరి తెలిపారు. వివరాల్లోకి వెళితే మండల కేంద్రానికి చెందిన గాండ్ల చెన్నయ్య, ఏప్రిల్ నెలలో ఇంటిలో గొడవ పడి వెళ్లిపోయాడని గతంలో మృతుడు కుమారుడు కృష్ణంరాజు ఖిల్లాఘణపురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసుగా నమోదు చేసినట్లు తెలిపారు. బుధవారం బొల్లగట్టు ఫారెస్టు నందు గుర్తు తెలియని శవం అస్థికలు ఉన్నాయని పోలీసులకు సమాచారం అందగా శవాన్ని పరీక్షించగా చెట్టుకు చేతి రుమాలుతో ఉరి వేసుకున్నట్లు ఆనవాళ్లు ఉన్నాయి. అక్కడ మృతుడి అస్థిపంజరం, పుర్రె, ఎముకలు అస్థికలు పరిసరాల్లో పడి ఉన్నాయి. ఫిర్యాదుదారుడు కృష్ణంరాజు తన తండ్రి ఇంటిని వదిలినప్పుడు ధరించిన బట్టలు, ఉంగరం, చెప్పులు ఆధారాలను గుర్తించి మృతుడు తన తండ్రి చెన్నయ్య అని గుర్తించినట్లు ఎస్ఐ తెలిపారు. ఇంటిలో గొడవపడి వచ్చి బొల్ల గుట్ట ఫారెస్టు వద్ద ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలిందని ఎస్ఐ వివరించారు. మృతుడు చనిపోయి నెలలు కావడంతో అస్థికలు లభించినట్లు తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యులకు లభిం చిన ఆధారాలను, అస్థికలను అప్పగించినట్లు ఎస్ఐ తెలిపారు.

అమరచింత చెరువుకు చేరిన రిజర్వాయర్ నీరు

అమరచింత,ఆగస్టు7: భూత్పూర్ రిజర్వాయర్ నుంచి వదిలిన సాగునీరు బుధవారం సాయంత్రం అమరచింత పెద్ద చెరువుకు చేరాయి. ఈ మేరకు రిజర్వాయర్ నీరు నర్వ మండలంలోని పలు గ్రామాలను తాకుతూ అమరచింత మండలంలోని నాగల్‌కడుమూర్, పామిరెడ్డిపల్లి శివారులోని ఉదయం నీరు చేరగానే అమరచింత చెరువు శివారులో గల తూము కాలువలో పేరుకుపోయిన రాళ్ల చెత్తాచెదారం కంపను ఎక్స్‌కవేటర్ ద్వారా తొలగించడంతో పాటు రైతులు కాలువలో దిగి భూత్పూర్ రిజర్వాయర్ నుంచి అమరచింత చెరువు వైపుకు వస్తున్న నీటికి ఎలాంటి ఆటంకం కలగకుండా తొలగింపు కార్యక్రమం చేపట్టారు. సాయంత్రం రిజర్వాయర్ నీరు పెద్ద చెరువులోకి వచ్చి చేరాయి.

చేనేత కార్మికులకు ప్రభుత్వ సహకారం

- కలెక్టర్ ఆదర్శ్ సురభి



ప్రశంసాపత్రాలు పొందిన చేనేత కార్మికులతో కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి రాజీవ్‌చౌరస్తా, ఆగస్టు7: జిల్లాలోని చేనేత కార్మికులకు ప్రభుత్వం తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశమందిరంలో నేత కార్మికులతో కలిసి జాతీయ చేనేత దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చేనేత రంగాన్ని ప్రోత్సహించడానికి ప్రతీ సోమవారం అధికారులు చేనేత వస్త్రాలను ధరించే విధంగా ఉత్తర్వులు జారీ చేస్తున్నట్లు తెలియజేశారు. జిల్లాలో ఉత్పత్తి చేసిన చేనేత చీరలను కలెక్టరేట్‌లో ప్రదర్శనకు ఉంచేవిధంగా చూస్తామని తెలిపారు. చేనేత కార్మికులకు అన్ని విధాలుగా ఆదుకుంటామని ఆయన పేర్కొన్నారు. అనంతరం చేనేత దినోత్సవం సందర్భంగా వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన కొత్తకోట విద్యార్థులకు చేనేత కార్మికులకు ప్రశంసా పత్రాలు అందజేసి, మెమెంటో లతో సత్కరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) సంచిత్ గంగ్వార్, డీఆర్‌డీవో ఉమాదేవి, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్యమ్మ, అడిషనల్ డీఆర్‌డీవో సెర్ప్ భీమయ్య, చేనేత కార్మికులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చిన్నారులకు పోషకాహార లోపం ఉండొద్దు

చిన్నారులు పోషకాహార లోపంతో బాధపడకుండా తల్లిదండ్రులకు సరైన అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సీడీపీవోలు , సూపర్‌వైజర్లు, ఇంజనీరింగ్ అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంగన్‌వాడీ కార్యకర్తలు చేస్తున్న విధులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో సెక్టార్ వారీగా పోషకాహార లోపంతో బాధపడుతున్న పిల్లల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పిల్లలు , గర్భిణులు, బాలింతలకు ఇచ్చే గుడ్లు, పౌష్టికాహారం ఇతరులకు ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మిబాయి, పంచాయతీ రాజ్ కార్యనిర్వహాఖ ఇంజనీరు మల్లయ్య, టీజీఈడబ్ల్యూఐడీసీ కార్యనిర్వహక ఇంజనీరు శ్రీనివాస్, డీఈలు, సీడీపీవోలు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి

వర్షాకాలంలో దోమలు వ్యాప్తి చెందకుండా పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా బుధవారం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి కలెక్టర్ పట్టణంలోని బాలానగర్, కుమ్మరి కుంట ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా మురుగుకుంటలలో గంబుజియా చేపలను వదిలారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ మహేష్, కమిషనర్ పూర్ణచందర్, వనపర్తి ప్రత్యేక అధికారి యాదయ్య, వైద్య అధికారి డాక్టర్ సాయినాథ్ రెడ్డి, రేవల్లి తహసీల్దార్ లక్ష్మీదేవి, ఎంఈవో శ్రీనివాస్ గౌడ్, పంచాయతీ రాజ్ శ్రీనివాసులు ఉన్నారు.

మొక్కలను రక్షించే బాధ్యత అధికారులదే

గోపాల్‌పేట : నాటిన మొక్కలను సంరక్షించే బాధ్యత ప్రతీ అధికారిపై ఉంటుందని కలెక్టర్ ఆదర్శ్‌సురభి అన్నారు. బుధవారం ఉమ్మడి మండలంలో కలెక్టర్ పర్యటించారు. మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర మండల అధికారులతో కలిసి స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీడీవో, శంకర్, ఏపీవో నరేందర్, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

దసరా నాటికి కర్నేతండా లిఫ్టు ద్వారా సాగునీరు



కర్నేతండా లిఫ్టు పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

ఖిల్లాఘణపురం, ఆగస్టు 7: దసరా నాటికి కర్నేతండా లిఫ్టు పనులను పూర్తి చేసి ఎగువ ప్రాంతాలకు సాగునీరు అందించడానికి పనులను వేగవంతం చేస్తున్నామని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలిపారు. మండలంలోని చెరువులను నింపడానికి కాలువల ద్వారా కృష్ణా జలాల సరఫరా సాఫీగా జరిగేలా చర్యలు చేపట్టడానికి బుధవారం ఎమ్మెల్యే మేఘారెడ్డి బైక్‌పై సాగునీటి కాలువలను పరిశీలించారు. మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణం చిరు జల్లులకు బురదమయం కావడంతో సీసీ కాంక్రీట్ వేయిస్తామని తెలిపారు. మామిడిమాడలోని నేరెడ్ చెరువు రిజర్వాయర్‌లో జరిగిన పనులను పరిశీలించి త్వరలోనే నిలిచిపోయిన పనులను పూర్తి చేసి రైతుల ఆకాంక్షలను నెరవేరుస్తామన్నారు. రైతులకు సాగునీటిని అందించడానికి తాత్కాలిక చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శ్యామ్ సుందర్ రెడ్డి, కృష్ణయ్య యాదవ్, రాములు నాయక్, కాంగ్రెస్ నాయకులు సాయిచరణ్ రెడ్డి, వెంకటేశ్వర్ రావు, సతీష్, బాలకృష్ణారెడ్డి, రామకృష్ణారెడ్డి, ప్రకాష్, రాజు నాయక్, రవి నాయక్, లక్ష్మారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెద్దమందడి: వరద నీటితో చెరువులన్ని నిండే విధంగా జాగ్రత్త పడాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సూచించారు. బుధవారం బుద్దారం చెరువు నుంచి పెద్దమందడి బ్రాంచ్ కెనాల్‌ను పరిశీలించారు. కాలువల్లో అక్కడకక్కడ కంప చెట్లు పేరుకుపోవడంతో పాటు కాలువ లెవలింగ్ సమస్య ఉన్న చోట వెంటనే మరమ్మతులు చేయించాలని వెల్టూరు మాజీ సర్పంచు శ్రీనివాస్‌రెడ్డికి సూచించారు. కాలువలు బుద్దారం, బలిజపల్లి, జంగమాయపల్లి, పామిరెడ్డిపల్లి, సోలీపూర్ గ్రామాల కాలువలను పరిశీలించారు. కార్యక్రమంలో జ డ్పీటీసీ మాజీ సభ్యులు రమేష్‌గౌడ్, వెంకటస్వామి, వనపర్తి మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి,మాజీ సర్పంచులు, నాయకులు ఉన్నారు.

ఈనెల 10,11 తేదీల్లో మెగా జాబ్ మేళా

వనపర్తి రూరల్, ఆగస్టు7: నిరుద్యోగ యువతకు ఈ నెల 10, 11 తేదీల్లో మెగా జాబ్ మేళాను నిర్వహించనున్నట్లు పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ గద్దె భాస్కర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళా పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్, రామ్‌కి ఫౌండేషన్, లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ (గ్రీన్స్ లాం డ్స్) సంయుక్త ఆధ్వర్యంలో కూకట్‌పల్లిలోని జేఎన్‌టీయూ క్యాంపస్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పదో తరగతి , ఇంటర్మీడియట్, డిప్లొమా, ఐటీఐ, బీటెక్, ఎంటెక్, డిగ్రీ, పీజీ, బీ ఫార్మసీ, ఎం ఫార్మసీకి చెందిన 2016వ సంవత్సరం నుంచి 2024వ సంవత్సరం వరకు పాసైన విద్యార్థులు ఈ జాబ్ మేళాలో పాల్గొనవచ్చన్నారు. అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తా

శ్రీరంగాపురం, ఆగస్టు7: మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తానని కాంగ్రెస్ వర్కింగ్ మండల ప్రెసిడెంట్ శ్రీహరి రాజు అన్నారు. బుధవారం కళాశాల, పాఠశాల అధ్యాపకులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కళాశాల పాఠశాలలో నెలకొన్న సమస్యలను స్వయంగా చూశారు. త్వరలోనే మైనర్ పనులను చేస్తామని ఆయన చెప్పారు. దీంతో పాటు కళాశాల, పాఠశాల ఆవరణలో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలని తాను పోలీసులకు కోరుతానని చెప్పారు.

కస్తూర్బాలో వైద్య పరీక్షలు

వీపనగండ్ల, ఆగస్టు7: మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో విద్యార్థినులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు బుధవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రధానంగా చేతులు బాగా కడుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో కస్తూర్బా పాఠశాల ఎస్ఓ అరుణ, ఏఎన్ఎం భారతి, ఆశ వర్కర్లు తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

పెబ్బేరు, ఆగసు7: వనపర్తి నియోజకవర్గంలోని పెబ్బేరు జిల్లా పరిషత్ హై స్కూల్‌ను ఎమ్మెల్యే మేఘారెడ్డి దత్తత తీసుకుంటున్నట్లు తెలపడంతో కాంగ్రెస్ నాయకుడు అక్కి శ్రీనివాస్‌గౌడ్ బుధవారం హర్షం వ్యక్తం చేశారు. తాను చదువుకున్న పాఠశాలను దత్తత తీసుకోవడంతో పెబ్బేరు జిల్లా పరిషత్ హై స్కూల్ పూర్వ విద్యార్థుల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అన్నారు. ఇంకా పాఠశాల రూపు రేఖలు మారుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

భక్తి శ్రద్ధలతో రంగనాథ గోదాదేవి కల్యాణం

- నేడు రథోత్సవం

శ్రీరంగాపురం,ఆగస్టు7: రంగనాథ ఆలయ పరిధిలో గోదాదేవి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరిగాయి. గోదాదేవి ఆలయంలో రంగనాథ గోదాదేవి కల్యాణం భక్తి శ్రద్ధలతో జరిగింది. ప్రతీయేటా తిరునక్షత్రం రోజున ఈ కార్యక్రమం జరుగుతుందని ఆలయ అర్చకులు కన్నయ్యస్వామి తెలిపారు. కల్యాణం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేశారు. గురువారం ఉదయం 10 గంటలకు శ్రీ రంగనాథ గోదాదేవి రథోత్సవ కార్యక్రమం జరుగుతుందని ఆలయ అర్చకులు తెలిపారు.

ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలను

భవిత కేంద్రాల్లో చేర్పించాలి

వనపర్తి రూరల్, ఆగస్టు7: ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలను భవిత కేంద్రాల్లో చేర్పించాలని జిల్లా విలీన విద్య సమన్వయ కర్త యుగేందర్ కోరారు. బుధవారం వనపర్తి పట్టణ కేంద్రంలోని ఎంఆర్‌సీ కార్యాలయంలో జిల్లాస్థాయి విలీన విద్య ఉపాధ్యాయుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల పిల్లల సర్వేలో గుర్తించిన పిల్లలను భవిత కేంద్రాలలో చేర్పించాలని తిరిగి వీరిని రెండు సంవత్సరాలలో సాధారణ పాఠశాలల్లో చేర్పించాలని అన్నారు. వీరికి ఎస్కార్ట్, ట్రాన్స్‌పోర్టు అలవెన్స్, గర్ల్స్ స్టైఫండ్ ప్రభుత్వం ద్వారా అందిస్తున్నామని, ప్రతీ వారం ఇంటి వద్ద విద్య, ఫిజియో థెరపీ , స్పీచ్ థెరపీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. భవిత కేంద్రాల ద్వారా నిర్వహిస్తున్న కార్యక్రమాలను జిల్లా, మండల విద్యాశాఖ అధికారులు మానిటరింగ్ చేస్తారని అన్నారు. ఈనెల 20న ఉచిత ఉపకరణాల నిర్ధారణ పరీక్షల శిబిరాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉపకరణాలు అవసరమైన విద్యార్థులను గుర్తిస్తామన్నారు. ఎంఈవో జయరాములు మాట్లాడుతూ ఐఈఆర్‌పీలు చేస్తున్న సేవలు చాలా గొప్పవని, మనం చేసే సేవ వలన పిల్లవాడితో పాటు వారి తల్లిదండ్రులు కూడా చాలా సంతోషపడతారని అన్నారు. కార్యక్రమంలో ఐఈఆర్‌పీలు పాల్గొన్నారు.

దిగువ జూరాలలో విద్యుత్ ఉత్పత్తి నిలిపివేత

ఆత్మకూరు,ఆగస్టు7: ఎగువ నుంచి భారీ స్థాయిలో వరద వస్తున్న కారణంగా దిగువ జూరాల జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలో ఉత్పత్తిని పూర్తిగా నిలిపివేసినట్లు ప్రాజెక్టు ఎస్ఈ రామసుబ్బారెడ్డి తెలిపారు. ఎగువ జూరాల జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలో గడిచిన 24 గంటలలో ఐదు యూనిట్ల ద్వారా 2.471 మిలియన్ యూనిట్లు ఉత్పత్తి చేసినట్లు తెలిపారు. ప్రారంభించిన నాటి నుంచి ఇప్పటి వరకు 50.967 మిలియన్ యూనిట్ల ఉత్పత్తిని చేసినట్లు తెలిపారు. దిగువ జూరాలలో గత పది రోజుల నుంచి భారీ వరద కొనసాగుతున్న కారణంగా విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించడం సాధ్యపడడం లేదని తెలిపారు. ఇప్పటి వరకు 32.995 మిలియన్ యూనిట్ల ఉత్పత్తి చేసినట్లు ఆయన తెలిపారు.

హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం



జాతీయ జెండాలతో బీజేపీ నాయకులు

వనపర్తి అర్బన్,ఆగస్టు7: హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ పిలుపునిచ్చారు. బీజేపీ జాతీయ అధ్యక్షులు జగత్ ప్రకాష్ నడ్డా ఆదేశాల మేరకు బుధవారం జిల్లా కన్వీనర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకాపు మాధవరెడ్డి అధ్యక్షతన హర్ ఘర్ తిరంగా సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ మాట్లాడుతూ ఈనెల 10, 11వ తేదీల్లో స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాలకు, స్మారక చిహ్నాల చుట్టూ పరిశుభ్రత కార్యక్రమం, అమరవీరుల స్మారక చిహ్నాల వద్ద పుష్పాంజలి ఘటించాలని, 11-13వ తేదీల్లో ప్రతీ మండలం, మునిసిపాలిటీలలో అసెంబ్లీస్థాయి తిరంగా యాత్ర యువ మోర్చా ఆధ్వర్యంలో, 12న జిల్లా కేంద్రంలో మహిళా మోర్చా ఆధ్వర్యంలో స్కూటీ ర్యాలీ, 13 నుంచి 15 వరకు ప్రతీ కార్యకర్త ప్రతీ ఇల్లు భవనం సందర్శన, అత్యధిక సంఖ్యలో పిల్లలు పాల్గొని జాతీయ సమైక్య భావన పెంపొందించేలా 13వ తేదీన తిరంగా ఉత్సవం ప్రతి జిల్లా కేంద్రంలో సామూహిక గీతాలాపన, 14న విభజన గాయాల స్మారక దినం సందర్భంగా జిల్లా కేంద్రంలో హాల్ నిర్వహించి దేశ విభజన చీకటి అధ్యాయాన్ని స్మరించుకోవాలని, 15న ప్రతీ మండలంలో, ప్రతీ బూత్‌లో జరిగే జెండా వందన కార్యక్రమంలో ప్రతీ బీజేపీ కార్యకర్త పాల్గొని, ఆజాదిక అమృత మహోత్సవాలు నిర్వహించాలని ఆయన తెలిపారు. ప్రతీ బూత్ స్థాయి కార్యకర్త పాల్గొని హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి వెంకట్ రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీశైలం, ఓబీసీ మోర్చా రాష్ట్ర కోఆర్డినేటర్ చిత్తారి ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షులు సుమిత్రమ్మ, వెంకటేశ్వర్ రెడ్డి, కోశాధికారి బాసెట్టి శ్రీను, యువ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కదిరె మధు, రాసమోని సాయిరాం, అధికార ప్రతినిధి మీడియా ఇంచార్జీ పెద్దిరాజు, జిల్లా కార్యదర్శి రామ్మోహన్, ముప్పూరి చెన్నయ్య, మోర్చాల అధ్యక్షులు దాబా శ్రీనివాస్ రెడ్డి, రవి నాయక్, గంధం ప్రవీణ్ కుమార్, రాజశేఖర్ గౌడ్, ఎండి ఖలీల్, మండలాల అధ్యక్షులు రాము, సంద వెంకటేష్, విష్ణువర్ధన్, నారాయణ, ఆంజనేయులు, తిరుపతిరెడ్డి, విజయ సాగర్, ఎద్దుల రాజు, వెంకటేష్ నాయక్ పాల్గొన్నారు.

పరిశుభ్రత పాటించాలి

- అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్



పెబ్బేరులో పరిసరాలను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

పెబ్బేరు, ఆగసు 7: పరిసరాల పరిశుభ్రత పాటించి మొక్కలను నాటాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అన్నారు. స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో భాగంగా పెబ్బేరు మునిసిపాలిటీలో బుధవారం పర్యటించి కార్యక్రమాలను పర్యవేక్షించారు. మొక్కలు బాగా నాటాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రంలో విద్యార్థులతో ముచ్చటించారు. పరిరాలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు ఆదేశించారు. కొల్లాపూర్ చౌరస్తాలో అంబేడ్కర్ పార్కును ఆయన పరిశీలించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పరిసరాలను పరిశీలించారు. కార్యక్రమంలో పెబ్బేరు ఎంపీడీవో రవీందర్, ఎంపీవో, అధికారులు ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం పరిశీలన

పెబ్బేరురూరల్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల పరిధిలోని అయ్యవారిపల్లిలో గ్రామంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ, రోడ్లపై ఉన్న గుంతలను, అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీవో రవీంద్ర, ఎంపీవో రోజా గ్రామ కార్యదర్శి రేణుక, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులున్నారు.

మొక్కలను సంరక్షించాలి

ఆత్మకూరు: మొక్కల పెంపకం మానవ మనుగడకు ఆధారమని ఆత్మకూరు మండలం ప్రత్యేక అధికారి సుబ్బారెడ్డి అన్నారు. స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఆయన మండల అధికారులతో కలిసి ఆయా గ్రామాలలో బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు పెంచి వాటిని సంరక్షించడం ద్వారా వాతావరణ కాలుష్యాన్ని నివారించడమే కాకుండా స్వచ్ఛమైన ఆక్సిజన్, సరైన సమయంలో వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. అలాగే ఆత్మకూరు పట్టణ కేంద్రంలోని మునిసిపల్ పాలకమండలి ఆధ్వర్యంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో మూడవ వార్డు కాలనీలలో ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ గాయత్రి, వైస్ చైర్మన్ వైజాగ్ భాస్కర్ రెడ్డి, వార్డు ఆఫీసర్లు , ఆర్పీలు పురపాలక సిబ్బంది పాల్గొన్నారు. అలాగే మూలమల్ల గ్రామంలో తహసీల్దార్ రాజు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో వెటర్నరీ అధికారి నిర్మల, గ్రామ పెద్దలు రాజశేఖర్ రెడ్డి, లక్ష్మన్న, శేఖర్, సహదేవుడు, రామన్న గౌడ్, ఉషన్న, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

పిచ్చిమొక్కల తొలగింపు

అమరచింత: పరిసరాల శుభ్రతతో పాటు వ్య క్తిగత శుభ్రత పాటిస్తేనే వర్షాకాలంలో ఎలాంటి సీజ నల్ వ్యాధులు దరి చేరవని జిల్లా మత్స్యశాఖ ఏడీ లక్ష్మప్ప అన్నారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మునిసిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ నాగ భూషణం గౌడ్, వైస్ చైర్మన్ జీఎస్ గోపి, తహ సీల్దార్ రమేష్ రెడ్డి, కమిషనర్ నూరుల్ నజీబ్, ఎంపీడీవో శ్రీనివాసులు తో కలిసి ప్రధాన రహదారి, తహసీల్దార్ కార్యాలయ ఆవరణం , శ్రీకృష్ణ నగర్ తదితర ప్రాంతాల్లోని పిచ్చి మొక్కలను తొలగించి, డ్రైనేజీలలో శుభ్రపరిచారు. కార్యక్రమంలో ఎంపీవో నరసింహయ్య మునిసిపల్ ఉద్యోగులు , సిబ్బంది, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ప్రజలను భాగస్వాములు చేయాలి

పాన్‌గల్: స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో ప్రజలను భాగస్వాములు చేయాలని అదనపు కలె క్టర్ సంచిత్ గంగ్వార్ అధికారులను ఆదేశించారు. బుధవారం అన్నారంలో నిర్వహిస్తున్న స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమాన్ని ఆయన తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఎంఈవో, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

పరిశుభ్రతతోనే ఆరోగ్యం

మదనాపురం: గ్రామాల పరిశుభ్రతతోనే రోగాలు రాకుండా ఉంటాయని మండల ప్రత్యేక అధికారి మల్లికార్జున్ అన్నారు. స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని గోపన్‌పేట, కొత్తపల్లి, కర్వేన గ్రామాలలో పర్యటించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



పిన్నంచర్ల గ్రామంలో పర్యటిస్తున్న ప్రత్యేక అధికారి సుబ్బారెడ్డి



అమరచింత తహసీల్దార్ కార్యాలయ సమీపంలో శుభ్రం చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు